# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 11 మే, 2024 | పేజీలు : 6




## దేశాన్ని అప్పులకుప్పగా మార్చిన మోదీ

మెయిన్‌లో...

# రాజ్యాంగ రక్షణకోసమే కాంగ్రెస్ పోరాటం

ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే



మెయిన్‌లో...

## రాజ్యాంగ వ్యతిరేక బిజెపిని ఓడించాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : రాజ్యాంగ వ్యతిరేక పార్టీ బిజెపిని ఓడించాలని, సిపిఐ బలపరిచిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని భువనగిరి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో చామలకిరణ్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ 10 సంవత్సరాల కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలిపారు. ప్రతి వ్యక్తి బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పి మోసం చేశాడని ఆయన విమర్శించారు. ప్రతిష్టాత్మకంగా జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఏ పొరపాటున బిజెపికి ఓటు వేయవద్దని ఆయన ప్రచారం నిర్వహించారు. బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని అమలులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేస్తున్నదని ప్రజలంతా చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్టా రమేష్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య సిపిఐ భువనగిరి పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం నాయకులు చిక్క నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ప్రచారం సమాప్తం

### ఓటర్‌లను ప్రలోభ పెట్టేందుకు నాయకుల ప్రయత్నాలు

**ప్రజాపక్షం/బీబీనగర్** : ఈనెల 13న జరిగే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ భారతీయ జనతా పార్టీచ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ తమ అభ్యర్థుల గెలుపు కోసం గత 20 రోజులుగా మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ తమ అభ్యర్థుల గెలుపు కోసం కుమ్మర ప్రయత్నాలు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం బిబినగర్ మండల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పిటిసి గోలి ప్రణీత, నాయకులు ఫోటోల శ్యామ్ గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, గోలి పింగళి రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు మాజీ సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డిలు తమ అభ్యర్థి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తున్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం మండల ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ నాయకులు చంగల్ వెంకట కిషన్ రావు, గాదె నరేందర్ రెడ్డి, ఆకుల ప్రభాకర్ రావు, బొక్క జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, నాయకులు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తున్నారు. పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ తమ ప్రచారాన్ని మండల ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించారు. తప్ప గ్రామాల్లో ఓటర్ల వద్దకు రాలేదని ఓటర్లు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూర నర్సయ్య గౌడ్ గతంలో పార్లమెంట్ అభ్యర్థిగా ఉండి ఈ మండలంలోని ఓటర్లకు పరిచయం ఉన్నప్పటికీ ఎంపీగా అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ కోసం అదే విధంగా నిమ్స్ హాస్పటల్ ఏర్పాటు కోసం పోరాటం చేసినట్లుగా ప్రజలు గుర్తించారు. ఆయన గెలుపు కోసం మండల పార్టీ అధ్యక్షులు వింజమూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ భారతీయ జనతా పార్టీకి మండల కేంద్రంలో కొంతవరకు కార్యకర్తలు పనిచేస్తున్నప్పటికీ వివిధ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీకి ఆదరణ తక్కువగానే కనిపిస్తుంది అన్నారు. సిపిఎం పార్టీ అభ్యర్థిగా ఎండి జహంగీర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా ఈ మండలంలో వివిధ ప్రజా సమస్యల పైన కార్మిక సంఘాల పైన పోరాటం చేస్తూ ప్రజల్లో గుర్తింపు పొందినటువంటి వ్యక్తి జహంగీర్ ఆయన గెలుపు కోసం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ పార్టీని తన ఆధ్వర్యంలో నడిపిస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఏదేమైనాప్పటికీ గతంలో ఈ మండలం శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ ఇచ్చినప్పటికీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కొంతవరకు చామల కిరణ్ కుమార్ రెడ్డికి మెజార్టీ వస్తుందని చెప్పవచ్చు.

## విధుల నిర్వహణలో.. ఎన్నికల నిబంధనలు పాటించాలి



### పోలీసు అబ్జర్వర్ నవీన్ శైనీ

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి** : ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి ఎన్నికల నిబంధనలను అమలు చేయాలని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల పోలీసు అబ్జర్వర్ నవీన్ శైనీ ఐపిఎస్ నిఘా బృందాలను ఆదేశించారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పకడ్బందీగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. భువనగిరి, మునుగోడు, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఆయన శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. బీబినగర్ మండలం గూడూర్ చెక్ పోస్ట్, రాఘవాపురం క్రిటికల్ పోలింగ్ స్టేషన్, పోచంపల్లి మండలం కప్రాయిపల్లి క్రిటికల్ పోలింగ్ స్టేషన్, చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట వద్ద స్టాటిస్టికల్ సర్వైలెన్స్ చెక్ పోస్ట్, తూప్రాన్ పేట క్రిటికిల్ పోలింగ్ స్టేషన్, పంతంగి చెక్ పోస్టు, చిట్యాల జిల్లా పరిషత్ హైస్కూల్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్, నార్కట్ పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్, వట్టిమర్తి వద్ద గల స్టాటిస్టికల్ సర్వైలెన్స్ చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేశారు. రిజిష్టర్ల లోని వివరాలను పరిశీలించారు. వాహనాలను పూర్తిగా చెక్ చేయాలని, నిబంధనల కన్నా ఎక్కువ ఉన్న నగదు జాగ్రత్తగా పరిశీలించి సీజ్ చేయాలని, డ్రగ్స్, గంజాయి రవాణను పకడ్బందీగా అరికట్టాలని చెప్పారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని రకాలుగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వారి వెంట ఎ.సి.పి. మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్.సి. కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, లైజనింగ్ అధికారి శ్యాంసుందర్, పోలీసు అధికారులు ఉన్నారు.

## చామల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. చౌటుప్పల్ మునిసిపాలిటీలోని తాళ్ళసింగారం,లింగోజిగూడెం గ్రామాలతో పాటు పలు వార్డుల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అవుతారని అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మునిసిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మా, కౌన్సిలర్ బండమీది మల్లేష్, మాజీ సర్పంచ్ ఊదరి నర్సింహ్మా, నాయకులు దయాకర్‌రెడ్డి, శ్రీకాంత్, కృష్ణ, ఎర్రగోని లింగస్వామి, బండమీది వెంకటేష్, ఎల్లయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యచరణతో పది ఫలితాల్లో మెరుగైన స్థానం



**ప్రజాపక్షం/కోదాడ :** సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి నవంబర్ మాసం నుండి ప్రత్యేక తరగతులు నిర్వహించడం మూలంగా పరీక్షా ఫలితాల్లో సూర్యాపేట జిల్లా రాష్ట్రంలో మెరుగైన స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని కెటిఎస్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ పక్షాన కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని అన్ని యజమాన్యాల పాఠశాలల నుండి 10 జిపిఏ సాధించిన 161 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందచేసి మాట్లాడారు.ప్రత్యేక బృందాలు పర్యవేక్షణ చేయడంతో పాటు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అవుతుందన్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.ప్రతిభా పురస్కారాలతో విద్యార్థుల్లో పోటీతత్వం పాటు మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యం ఏర్పడుతుందన్నారు.అనంతరం కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గాల నుండి 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందచేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని ఘనంగా సన్మానించారు. కోదాడ మండల విద్యాధికారి యం.డి సలీం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మఠంపల్లి ఎంఈవో చత్రునాయక్,ఏసిఈ శ్రీనయ్య,సెక్టో రియల్ అధికారులు శ్రవణ్, జనార్ధన్, కరస్పాండెంట్ కోటిరెడ్డి, పలు పాఠశాలల ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో వార్ వన్‌సైడే



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల్లో వార్ వన్ సైడేనని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డితో కలిసి ఆయన జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంజీ రోడ్డులోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి చూపించిందన్నారు. రైతు రుణమాఫి రూ. 2లక్షలను ఆగస్టు 15తేదీలోగా అమలు చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు. పట్టణ,మండల, గ్రామీణ ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారం కోసం సూర్యాపేటకు కృష్ణజలాలను వచ్చేలా జనారెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అందరి కన్న ఎక్కువ రాజకీయ పదవులు చేపట్టిన నాయకుడు జానారెడ్డి అని చెప్పారు. అలాంటి కుటుంబం నుండి వచ్చిన రఘువీర్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పని చేస్తారన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో రఘువీర్ రెడ్డికి 40వేల ఓట్లు మెజార్టీ ఇచ్చేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కోరారు. పార్లమెంట్ అభ్యర్థి కుందరు రఘువీర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డిలు మాట్లాడుతూ మొదటి నుండి ప్రజా సేవే లక్ష్యంగా మా కుటుంబాలు రాజకీయాలు చేశారని అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిలా దోచుకోని దాచుకోలేదన్నారు. ఇండియా కూటమిలో ఉన్న వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయని, ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కృషి చేస్తున్నారని చెప్పారు.ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వేదాసు వెంకయ్య, దోసపాటి గోపాల్, నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, తండు శ్రీనివాస్ యాదవ్, అన్నేపర్తి జ్ఞానసుందర్, చకిలం రాజేశ్వర్ రావు, నూకల సుదర్శన్ రెడ్డి, గోదాల రంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, చింతమళ్ళ రమేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ఎంతో చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ కి ఏ పార్టీ పోటీ కాదని కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల రమేష్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ దే అని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై కార్యకర్తలు నిర్విరామ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పెడచెవిన పెట్టి మాయమాటలతో కాలం వెళ్ళదీసిందని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన ఉంటుందని చెప్పారు. ఎవరి ప్రమేయం లేకుండానే ప్రతి గడపకు అందే సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారునికి అందిస్తామని అన్నారు. అందువల్ల ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నరసింహ, మేకల యాదగిరి, మెరుగు లింగస్వామి,లింగంపల్లి రమేష్, వెంకన్న, జంగయ్య, జలంధర్, మేకల కరుణాకర్, పల్ల జంగయ్య, తదితరులు ఉన్నారు.

# చామల గెలుపు కోరుతూ సిపిఐ ప్రచారం



**ప్రజాపక్షం/మర్రిగూడ :** భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల్ కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మర్రిగూడ మండలం కొండూరులో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగామండల కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం దేశాన్ని లూటీ చేసే ప్రయత్నంలో బిజెపి 400 సీట్లు తెరమీదికి తీసుకొచ్చిందన్నారు. బిజెపి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే 400 ఎంపి స్థానాలు అడుగుతున్నారని అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్నటువంటి ఈ మారణ హోమానికి కారణం బిజెపి అని మళ్ళీ బిజెపి అధికారంలోకి వస్తే మణిపూర్‌లో జరుగుతున్నటువంటి సంఘటనలే దేశం మొత్తం మీద పునరావృతం కావచ్చన్నారు. బిజెపిని ఓడించి సిపిఐ బలపర్చిన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఈద మారయ్య,నాయకులు,అడ్వకేట్ ఆకుల వెంకట్రామ్ పటేల్ ,వడ్డేమాన్ వెంకటయ్య,కాంగ్రెస్ నాయకులు రాకొండా అశోక్ రెడ్డి,జాల వెంకటయ్య,ఊడుగు శ్రీను, అంజయ్య,బాయ్ కాడి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో తీన్మార్ మల్లన్న ప్రచారం



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికలు ప్రశ్నించే గోతుకలు గొంతుక కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగాజిల్లా కోర్టు లో ఆయన ప్రచారం నిర్వహించి న్యాయవాదులను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పట్టభద్రుల ఎన్నికలు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మధ్యంతరంగానే పదవి వదిలి పారిపోయారని ఆరోపించారు నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడిన పాపనా పోలేదని అన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి న్యాయవాదులు నేతి రఘుపతి, పాశం నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిన నరేంద్ర మోడీ



**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉపాధిహామీ పథకాన్ని నరేంద్రమోడీ నిర్వీర్యం చేసే కుట్ర చేశారని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆరోపించారు. భువనగిరి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ని గెలిపించాలని చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం, ఎనగంటి తండా, పిపల్‌పహాడ్ గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఎనగంటితండాలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. గిరిజన భూములకు పట్టాలు ఇవ్వడంలో బిఆర్ఎస్ విఫలం చెందిందని అన్నారు. కాంగ్రెస్ హాయంలో తీసుకువచ్చిన గిరిజన చట్టాలను కూడ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేయలేదని తెలిపారు.దేశంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా బలపడాలంటే దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండాలని అన్నారు. భువనగిరి ఎంపిగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎన్నికల ఇంచార్జీ పాశం సంజయ్‌బాబు,కరంటోతు రాజు, జక్క సుధాకర్‌రెడ్డి,మల్కాపురం నర్సింహ్మా,ఎంపిటిసి సుర్వి రాజమ్మ, దోసపాటి జ్యోతిజంగయ్య,ఎర్ర బాలయ్య, పెంటయ్య, అశ్విన్, నీలునాయక్, లచ్చునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించండి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** బిజెపి పాలనలో నరేంద్రమోడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మునిసిపాలిటీలోని పలు వార్డుల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మత రాజకీయాలతో ప్రజల మధ్య వైశామ్యాలను రెచ్చగోడుతందని విమర్శించారు. గత పదేళ్లలో మోడీ పేదలకు చేసిందేమి లేదని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను నాశనం చేశారని తెలిపారు. దేశ వ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పేర్కొన్నారు. లౌకికవాదులు, ప్రజాతంత్రవాదులు దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావాలని బలంగా కోరుకుంటున్నాయని అన్నారు. ప్రజలందరూ ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ళ మోహన్‌రెడ్డి, నాయకులు కోందూరి వెంకటేష్, ఉడుత రామలింగం, రొండి నర్సింహ్మా, రాములు, గుండెబోయిన భాస్కర్, రాజు, మనోహర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అసమానతలు పెరిగిపోతున్నాయి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** దేశంలో అసమానతలు పెరిగిపోతున్నాయని రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి చంద్రకుమార్ అన్నారు. స్థానిక యుటీఎఫ్ టీచర్స్ భవన్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొంతమంది చేతిలో బిలియన్ డాలర్లు ఉన్నాయని, పేదలు మరింత పేదలుగానే ఉన్నారని అన్నారు. మోడి పాలనలో సామాన్యులు, పేదలకు ఎలాంటి మేలు జరగలేదన్నారు. పైగా ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసే సూచనలు మోడి చేస్తున్నారిన అన్నారు. మళ్లీ మోడి పాలనలోకి వస్తే ఎన్నికలు ఉండవని, నియంత పాలన ఉంటుందన్నారు. సమావేశంలో డాక్టర్ రాజు, చీదళ్ల యాదయ్య, అజీజ్, జబ్బార్, ఖాదర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాపక్షం/చండూరుః ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని , ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి , ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో చండూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జరిగిన ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో యువత , చదువుకున్న వారు తో పాటు ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు నడం బిగించి మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. నర్సింహ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, అధ్యాపకులు శ్రీమతి చైతన్య సుధా, బాల సైదులు, పద్యజా, జ్యోతి, పర్వతాలు , యూత్ ఫర్‌సేవా కోఆర్డీనేటర్ స్వామి నాయక్, సమాచార హక్కు పరిరక్షణ సమితి చాడోర్ కో ఆర్డీనేటర్ ఇడికూడ స్వామి, శయ సుందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బల్మూరి వెంకట్‌కు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం / సూర్యాపేటటౌన్:** తన వైద్య విద్యను పూర్తి చేసి కరీంనగర్‌లోనని చల్మెడ మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్ పూర్తి చేసి తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌లో డాక్టర్‌గా నమోదు చేయించుకున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ రాజీవ్ నాయక్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అతి చిన్న వయస్సులో ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం హర్షణీయం అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కౌన్సిల్ సభ్యులు, డాక్టర్లు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/ సూర్యాపేట రూరల్ :** పార్లమెంట్ ఎన్నికల్లో కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బాలెంల గ్రామ మాజీ సర్పంచ్ రామసాని శ్రీనివాస్ నాయుడుతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ రాజీనామా చేసి దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అత్యధిక మెజారిటీ లక్ష్యంగా విస్తృత ప్రచారం

**ప్రజాపక్షం/పాలకవీడు :** రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి మండలం నుండి అత్యధిక మెజార్టీనే లక్ష్యంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నట్లు ఎంపిపి భూక్యా గోపాల్, జడ్‌పిటిసి మాలోతు బుజ్జిమోతీలాల్‌నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్‌వి సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాణావత్ సైదానాయక్‌లు తెలిపారు. ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ శుక్రవారం మండలంలోని చెరువు తండా,జాన్‌పహడ్,బెట్టెతండా గ్రామపంచాయతీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపార అనుభవం కలిగిన రాజకీయ దిగ్గజం మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు,మంత్రి ఉత్తమ్ సహాయ సహకారాలతో మండలం శరవేగంగా అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం



లేదని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా ఎంపి హోదాలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి మండలానికి కోట్లాది రూపాయలు నిధులు ఇచ్చారని గుర్తు చేశారు. మండలంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అయిందని, బిజెపికి ఆనవాళ్లు కూడా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేశంలోనే రికార్డు మెజార్టీ సాధించి చరిత్ర సృష్టిస్తారని అన్నారు. కార్యక్రమంలో చెరువుతండా కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాణావత్ రెడ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకొని అనారోగ్యమంతో ఇటీవల మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన పందుల ఆశోక్ తంగడపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200607 విద్యా సంవత్సరం పదవ తరగతి చదివాడు. ఆశోక్ కిడ్నీ వ్యాధితో ఇటీవల మరణించాడు. అతని కూతురు ఉంది. అతని కుటుంబాన్ని ఆదుకోవాలని స్నేహితులు తమ వంతుగా రూ.93వేల ను పోస్టాఫీస్‌లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి డిపాజిట్ పత్రాన్ని ఆశోక్ భార్యకు అందజేశారు.

## జోరుగా కాంగ్రెస్ ప్రచారం



**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండలం మూర్పునూతల, కాట్రవత్‌తండా, కుమ్మరికుంట, బిల్గింగ్‌తండా, పలు గ్రామ పంచాయతీలలో శుక్రవారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గత పది ఏళ్లలో చందంపేట మండలం వెనుకబడిందని త్వరలోనే ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు పూర్తి అయితే ప్రతి ఎకరాకు నీరు వస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే మన లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పార్వతి, జెడ్పిటిసి జుజ్జి, మాజీ సర్పంచ్ రాములు విజయ్‌నాయక్, మాజీ ఉప సర్పంచ్ శ్రీను, రవి, మాజీ ఎంపిటిసి గోపియా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి. ఖలీల్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నా నేటికి ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, మహిళలకు ఇస్తానన్న 2500, రైతు రుణమాఫీ, పెన్షన్ల సంగతి మరిచారని, రాష్ట్రంలో నీటి కొరత, కరెంట్ కొరత తీవ్రం అయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి కేసీఆర్‌ఏ శ్రీరామరక్ష అని, కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన తెలిపారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సూచించారు.

## కృష్ణారెడ్డి గెలుపు కోసం ప్రచారం



**ప్రజాపక్షం/డిండి :** నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కై శుక్రవారం మండలంలోని తౌక్లాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల నాయకులు పొన్నగంటి అలివేలు కృష్ణయ్య గడపగడపకు వెళ్ళి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పది ఏళ్లలో బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకున్న కేసీఆర పాలన మళ్ళీ రావాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని జైనపల్లి గ్రామంలో గల శ్రీ హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు నేటి నుండి నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాలకు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు మామిడి తోరణాలతో ఆలయాన్ని ఉత్సవ కమిటీ నాయకులు తీర్చిదిద్దారు. అదేవిధంగా నేటి రాత్రి స్వామివారి ఎదుర్కోలు 12వ తేదీ స్వామివారి కల్యాణోత్సవం, 13వ తేదీ మంగళవారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం, 14వ తేదీ చక్రవర్తి సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు వచ్చా కమిటీ నిర్వాహకులు మందుగుల శ్రీలత చంద్రశేఖర్ గుప్త తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## జహంగీర్‌ను ఎంపిగా గెలిపించాలి

**ప్రజా పక్షం/తిరుమలగిరి :** భువనగిరి పార్లమెంట్‌లోని సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతులను ఎంపిగా గెలిపించాలని సిపిఎం ఎంపి అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపాముల, తిరుమలగిరి మెయిన్ సెంటర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ప్రజావాణిని వినిపించే వారికి పార్లమెంట్‌కు వెళ్లే అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కమ్యూనిస్టుగా ప్రజల సమస్యలను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా కృషి చేస్తానని చెప్పారు. ఆస్తుల లక్షణ, డబ్బు సంపాదన, పదవుల కోసం వచ్చే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. అవకాశవాద రాజకీయాలు చేసే వారిని ఓటుతో సమాధానం చెప్పాలన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, సోమన్న, జగదీష్, బెల్లకొండ వెంకటేశ్వర్లు, నగంటి వెంకటేష్, ఆనంద్, రాంబాబు, నర్సింహ్మారావు, కడెం లింగయ్య, లక్ష్మీ నర్సు, సోమయ్య, అబ్రహం ఉన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థ మనుగడ



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఆర్టీసీ సంస్థ అన్ని విధాల, అన్ని రంగాలతోపాటు ఆర్థికంగా, ప్రజాసేవలో ముందుంటూ అందని మన్ననలను పొందుగల్గుతుందని, అలాంటి సంస్థ మూలకారకులైన ఉద్యోగుల ఆరోగ్యంపై తగు శ్రద్ధతో సంస్థ ఎండి సజ్జనార్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టిన గ్రాండ్ హెల్త్ చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ డిపోలో సోమవారం నుంచి మొదలై శుక్రవారం వరకు ఆరోగ్య శిబిరాన్ని మినహాయించి అన్ని కేటగిరీల ఉద్యోగులకు మొత్తం 415 మంది ఉద్యోగులకు ప్రతినిత్యం డీఎం పాల్, సీఐ భారతిబాయ్ పర్యవేక్షణలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నేటితో శిబిరాన్ని ముగించారు. ఉద్యోగులందరిలో కేవలం ఒక్క డ్రైవర్ లక్ష్మయ్యకు ఈసీజీలో కొంత అనుమానస్పదంగా ఉండడంతో అతన్ని డీఎం పాల్ స్వయంగా అనుభవజ్ఞులైన డాక్టర్ సూచన మేరకు మరో వ్యక్తిని తోడుగా ఇచ్చి హైద్రాబాద్ తార్నాక హాస్పిటల్‌కు పంపించారు. అతని ఆరోగ్యం గురించి భయపడాల్సిన అవసరం ఏం లేదని అన్నారు. కార్యక్రమంలో డీఎం పాల్, సీఐ భారతిబాయ్, ఎంఎఫ్ యాదగిరి, మహేష్, వినయ్‌కుమార్, నాగమల్లేశ్వరి, భాగ్యలక్ష్మి , సురేష్, ప్రశాంత్, మణిదీప్, సందీప్, అక్షిత, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మండలంలోని కాల్వపల్లి, తండా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వ పనితీరుపై కొన్ని పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఇది మంచి పద్దతి కాదన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, నాయకులు ప్రతాప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి



**ప్రజా పక్షం/చివ్వెంల :** వామపక్ష పార్టీలు బలపరచిన ఇండియా కూటమి నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము అన్నారు. శుక్రవారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. గత పదేళ్ళ బిజెపి పాలనలో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టాబెట్టారని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక చట్టాలని తీసుకవచ్చి కర్మికులు, కర్షకుల పొట్టలు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ఉన్న ఉద్యోగాలను ఉడగొట్టారని చెప్పారు. మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడితే రాజ్యాగం ప్రమాదంలో పడడంతో పాటు రిజర్వేలను తొలగిస్తారని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు రేగటి లింగయ్య, సిరపంగి గామయ్య, బొప్పని సులేమాన్, బాబు, రామలింగం, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుతో రాష్ట్రాభివృద్ధి



ప్రజాపక్షం/ హాలియా : కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని రెండవ వార్డులో రెండు రోజులుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే తాము ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వీరి వెంట హాలియా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంబడి శ్రీనివాస్, డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అక్బర్ ఖాన్, పేరూరు గోవిందు, చాపల శ్రీనివాస్, పేరూరి కోటయ్య, లింగాల ప్రభాకర్, రేఖ ఎల్లయ్య, అనుముల సాయికుమార్, నల్లబోతు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా గడపగడపకు ప్రచారం



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా గడప గడప కు తిరిగి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నార్కట్ పల్లి లోని బూత్ పరుధిలలో ఓటర్ల ఇంటింటి కి తిరిగి తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఓటర్లకు వివరిస్తున్నారు.పేదల బ్రతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యపడుతున్నాదని, చెయ్యి గుర్తు కు ఓటేసి కాంగ్రెస్ పార్టీ గెలిపించాలంటూ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బూత్ల పరిధిలో ఈవీఎం మెషిన్ నమూనాతో విస్తృత ప్రచారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు రాధారపు విజయలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, రాధారపు బిక్షపతి, దూదిమెట్ల వెంకన్న,ఇదుకుల్ల సంపత్ కుమార్,జెనిగే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లేష్ గెలుపుకై ప్రచారం



ప్రజాపక్షం / రామన్నపేట : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకై మండలంలోని బోగారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బద్దుల రమేష్, కూనూరు శ్రీనివాస్, వనం నరసింహ, కోడి పాండు, పద్మయ్య, శ్రీనివాస్, వెంకటరమణ, రాజు, ముత్తయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత



ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్ : మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో డ్రైడే నిర్వహణలో భాగంగా మొక్కలకు అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలసి నీరు పోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణం సమతుల్యంగా ఉండాలన్న, వర్షాలు పడాలన్న మొక్కల సంరక్షణ చేపట్టాలని సూచించారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో , నర్సరీలలో మొక్కలకు ఎండతీవ్రత దృష్ట్యా తరుచుగా నీటిని అందించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో సుదర్శన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ గిరిజనుల గ్రామాల్లో, కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో తిరిగి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే గిరిజన సామాన్య ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ అన్నారు. పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనుల అభివృద్ధిపై దృష్టి సారించిందని, అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత వస్తే గిరిజన ప్రజలకు న్యాయం జరుగుతుందని, రిజర్వేషన్ పెంచి గిరిజన బతుకుల్లో కొత్త వెలుగులు వస్తాయని, గిరిజన ప్రజలంతా, ఇందిరమ్మ వారసులు అని ఇందిరమ్మ రాజ్యం కోసం ఇందిరమ్మ మనుమడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి అందరూ ఏకతాటిపై వచ్చి చెయ్యి గుర్తుపై ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ,మండల ఉపాధ్యక్షులు సైరెడ్డి మోహన్ రెడ్డి, నాయకులు లచ్చి రామ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బానోతు నరసింహ నాయక్,మండల కార్యదర్శి ధరావత్ పాండు నాయక్, రెడ్డి నాయక్, తండా గ్రామశాఖ అధ్యక్షులు రాఘు నాయక్ అత్య నాయక్,దేవసోతు నరేష్, కూనుసోతు కృష్ణ నాయక్, బానోతు శంకర్ నాయక్, గుగులోతు పత్య నాయక్, నరసింహ నాయక్, అంజి నాయక్, పండు నాయక్, సక్రు నాయక్, దేవి సింగ్, శ్రీను నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల మెజార్టీతో గెలుస్తాం

ప్రజాపక్షం/ శాలిగౌరారం : ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రెండు లక్షల ఓట్ల మెజార్టీతో బిజెపి అభ్యర్థిగా నేను గెలుస్తానని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు.పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి కార్నర్ మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. బీసీలందరూ బిజెపికి అనుకూలంగా ఉన్నారని, దీనికి నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధే నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నాపై గెలవలేకనే అసత్యమని ఆరోపణలు చేస్తున్నారని, నేను తప్పు చేశానంటే మోడీ చేసినట్లే అని, దానిని నిరూపించే సత్తా లేకనే నాపై అనేక ఆరోపణలు ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి బిజెపి ఇన్చార్జి కాప రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, మండల నాయకులు అల్లె రాములు, గిరిగాని యాదగిరి, షేక్ సయ్యద్, తుల వెంకటేశ్వర్లు, అయిత గోని గణేష్ , బోడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి బిఆర్ఎస్సే శ్రీరామరక్ష

ప్రజాపక్షం / మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్సే శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కాని అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. మరోసారి అదే పంథాలో ప్రజలను మోసం చేయడానికి హామీలను గుప్పిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణా వాణిని పార్లమెంట్‌లో వినిపించే సత్తా ఉన్న కంచర్ల కృష్ణారెడ్డి బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## రఘువీర్‌రెడ్డిని మెజారిటీతో గెలిపించుకుందాం : ఎంపిపి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం అని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం ఎంపిపి కొండమల్లేపల్లి పట్టణంలో, చిన్నఅడిశర్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు పంచి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి మండల పరిధిలోని గుంటిమడుగు, పిల్యతండా, సింగ్యతండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, ఎంపిటిసి జాగటి సుమలత భాస్కర్, మాజీ సర్పంచ్ గద్దం శ్రీరాములు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఏకుల సురేష్, జగదీష్‌పటేల్, కైసర్ ఖాన్, పందుల వెంకటయ్య, పెద్దిశెట్టి సుధాకర్, కూర సిద్దు, తోటపల్లి వెంకటయ్య, ఎలిమినేటి సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోప్లాయపల్లిలో సుదర్శన హోమం

ప్రజాపక్షం/నార్కట్ పల్లి : మండలం పరిధిలోని గోపులాయపల్లి గ్రామంలో గల శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం యందు శుక్రవారం రోహిణి నక్షత్రం పురస్కరించుకొని శ్రీ సుదర్శన హోమం ను ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు జరిపించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 23 తేదీన పౌర్ణమిని పురస్కరించుకుని మాసకళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి



ప్రజాపక్షం/బీబీనగర్ : ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని ధర్మ సమాజ్ పార్టీ బీబీనగర్ మండల అధ్యక్షులు సందెల మహేష్ అన్నారు. శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కొంగరి లింగస్వామిని గెలిపించాలని మండలంలోని జైనపల్లి గ్రామంలోని ఉపాధిహామి కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలు 90 శాతంగా ఉన్న బిసి,ఎస్సి,ఎస్టి ప్రజలు రాజకీయాల్లోకి రాకుండా డబ్బులు, మద్యం మంచుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని అన్నారు. బిసి,ఎస్సి,ఎస్టి ప్రజలందరూ ఏకమై డబ్బు రాజకీయాలను అంతం చేయాలని తెలిపారు. ఉపాధి హామి కూలీలకు పని ప్రదేశంలో మంచి నీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, రోజు వారి కూలీ రూ.500 ఇవ్వాలని కోరారు. ప్రజలను ప్రలోభపెట్టి అధికారాలు అనుభవిస్తున్న అగ్రవర్ణ పార్టీలను గద్దె దించి నిరుపేద వ్యక్తి, విద్యావంతుడైన కొంగరి లింగస్వామి చెప్పుల గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీకాంత్ మహారాజ్, సంజీవ మహారాజ్, నరేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపు ఖాయం

ప్రజాపక్షం/ఆలేరు : కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని పార్టీ సీనియర్ నాయకులు బీజన భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 189 బూతు మెయిన్ రోడ్డు 5వ వార్డులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం భాగంగా ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ పతి వెంకట్ రెడ్డి, ప్రకాష్, శ్రీధర్, కిషోర్, విక్రం, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల కేంద్రంలో అక్రమంగా ఇంట్లో నిలువ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే నువ్వుల శ్రీను అనే వ్యక్తి అక్రమంగా ఇంట్లో నిలువ ఉంచిన 5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా ప్రభుత్వం పేద ప్రజలకు అందించే పిడిఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## చామల గెలుపు కోరుతూ అనిత ప్రచారం



ప్రజాపక్షం/ఆలేరు : భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సతీమణి అనిత శుక్రవారం ఆలేరు పట్టణంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల మెజార్టీ ఇచ్చారని, ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో రూ.లక్ష మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, టౌన్ అధ్యక్షులు ఎజాస్, కౌన్సిలర్ చింతలపాలె సునీత శ్రీనివాస్ రెడ్డి, టౌన్ అధ్యక్షురాలు పాము అనిత, నాయకులు యాట విజయలక్ష్మి సిద్ది లక్ష్మి, చాగంటి లావణ్య, చింతగింది రేణుక, కస్తూరి శీలం, తమ్మడి లత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైనమిక్‌గా రాష్ట్రానికి చేస్తున్నా పనితో వినూత్న పథకాలతో విశేష ఆదరణ చూసి బిఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి వరుస కడుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ దంతూరు గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 50 మంది టిఆర్ఎస్ నాయకులు మన్నె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ కండువా కప్పి పార్టలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, దంతూరు గ్రామ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న రాజకీయ పార్టీలు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** రాబోయే పార్లమెంటు ఎన్నికలలో గెలుపు కోసం మోటకొండూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ సిపిఐ వామపక్షాలు, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐఎం పార్టీలు ప్రజలను కలుస్తూ తమ తమ గుర్తులపై ఓటు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బారీ జన సమీకరణతో కార్నర్ మీటింగ్ నిర్వహించగా,బి ఆర్ ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్, ర్మన్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలతో పాటు జిల్లా మండల బిఆర్ఎస్ నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, సిపిఐఎం అభ్యర్థి యండి జహంగీర్ తమ తమ జిల్లా, మండల నాయకుల ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్‌లు,ర్యాలీలు తీస్తూ తమ తమ అభ్యర్థుల గెలుపుకై ప్రజలతో మమేకమై ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కొన్ని ,కోన్ని సందర్భాలలో ఒకరిపై మరోకరు విమర్శలు చేస్తూ తమ అభ్యర్థులకే ఓట్లు వేయాలని కోరుతున్నారు. ఇటీవల వివిద పార్టీల నాయకులు కార్యకర్తలు బారీగా వలసలు జరిగినప్పటికీ ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూరు మండలం గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకీ అధిక మెజారిటీ రాగా లోక్ సభ ఎన్నికల్లో ఏ పార్టీకి ఆధిక్యత చూపుతుందో వేచి చూడాల్సిందే.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్

**ప్రజాపక్షం/చండూరు :** భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడడి పిలుపు మేరకు చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీలోని 206 బూత్ లో మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబివృద్ధి తో పాటు చేపట్టబోయో అభివృద్ధిని గురించి ప్రజలకు వివరిస్తూ సోమవారం జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి చెయ్యి గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలించాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు, 6వ వార్డు కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రకాల వైద్యసేవలు అందించాలి



**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** ప్రజలందరికీ అన్ని రకాల వైద్యసేవలు అందేలా వైద్య సిబ్బంది సమన్వయంతో విధులను నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వై.పాపారావు ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్లు, ఎంఎల్‌హెచ్‌పిలకు, 12 రకాల వైద్య సేవలపై సిపిహెచ్‌సి ఎక్స్టెండెడ్ ప్యాకేజీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ జిల్లా వెటర్నరీ మీటింగ్ హాలులో శుక్రవారం నిర్వహించారు.శిక్షణ లో మానసిక ఆరోగ్యము, ఆందోళన ఎన్‌సిడి పై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్.ప్రీతీ స్వరూప్, చెవి ముక్కు గొంతు వ్యాధులు ఈఎన్‌టి అవగాహన చికిత్స పై డాక్టర్ శ్రీవాణి, ఎన్‌సిడి స్క్రీనింగ్, ఓరల్ హెల్త్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన చికిత్స పై డాక్టర్.హైమావతి, పాలియేటివ్ కేర్, అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చికిత్స, వయోవృద్ధులు వారి సమస్యలు, ఆరోగ్యం తీసుకోవలసిన జాగ్రత్తలు పై డాక్టర్.కాటం రాజు, కంటి సమస్యలు, వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్త,అవగాహన చికిత్సల పై డాక్టర్ స్వప్న శిక్షణలు అందించారు. శిక్షణా కార్యక్రమం లో ప్రోగ్రాం ఆఫిసర్ డాక్టర్ రామ కృష్ణ,డిప్యూటీ డిఎం అడ్ హెచ్ వోలు యశోద, శిల్పిని లు,జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ వంశీ, డాక్టర్ సుమన్ కళ్యాణ్ లు తదితరులు ఉన్నారు.

## కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన కొండమల్లేపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంజునాథ్ కరాచి ఐస్‌క్రీం పార్లర్ బేకరీ షాపు, శ్రీ కృష్ణా డిస్పోజల్, పూజా స్టోర్ షాపులను ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలతో కలిసి రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపి స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని పార్లమెంట్‌కు పంపనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ వైస్ చైర్మన్ దేవేందర్‌నాయక్, ఎంపిపి జాన్ యాదవ్, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, తిరందాసు కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎంపిటిసి జగన్, మంగ్యానాయక్, జితేందర్, సురేందర్ రెడ్డి, షాపు నిర్వాహకులు గుమ్మడవెల్లి జనార్ధన్, ముడావత్ మల్లేష్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## అన్నమలై రోడ్డు షోను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** యువతకు విద్య ఉపాధి అవకాశాలు బిజెపి ద్వారానే సాధ్యమవుతాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.శనివారం తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై రోడ్‌షో సూర్యాపేటలోని ఎన్టీఆర్ పార్కు నుండి మొదలుకుని పోస్టాఫీస్ దగ్గర బహిరంగ సభ ఉంటుందని సభను విజయవంతం చేయాలన్నారు. సోషల్ మీడియాలో కొంత మంది బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు నమ్మవద్దని అన్నారు. యువత దేశ భవిష్యత్తు కోసం బిజెపి పార్టీవైపు చూస్తున్నారన్నారు. దేశంలో నరేంద్రమోదీ నాయకత్వాన 400 ఎంపి సీట్లు సాధిస్తామని తెలిపారు. నల్లగొండ జిల్లా పోరాటాల ఖిల్లా గతంలో రావినారాయణరెడ్డి జవహర్‌లాల్ నెహ్రూ కన్నా అత్యధిక మెజార్టీతో గెలిపించి సత్తా చాటిన జిల్లా నల్లగొండ జిల్లా అని అన్నారు. అనంతరం నల్లగొండ జిల్లా బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ కుటుంబ పాలన పార్టీ అని, బిజెపి అంటేనే దేశం కోసం ప్రజల కోసం అహోర్నిశలు శ్రమించి ప్రజల కోసం పనిచేసే పార్టీ అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కర్నాటి కిషన్, పల్స మల్సూర్, కొప్పుల క్రాంతి, వెన్న శశిధర్‌రెడ్డి, పోలగాని ధనుంజయ్‌గౌడ్, గోగుల రమేష్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తండాలకు రోడ్డు, నీరు అందించిన ఘతన కాంగ్రెస్‌దే



**ప్రజాపక్షం/నూతనకల్ :** మారుమూల తండాలకు రోడ్డు సౌకర్యం, తాగు, సాగు నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘతన కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణా నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బక్క హేమ్లాతండా గ్రామంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే గిరిజనులకు కొండంత అండా అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూడ్ రవీందర్ నాయక్, ఎస్టిసెల్ మండల అధ్యక్షులు మూడ్ శంకర్ నాయక్, గుగులోతు వీరన్న నాయక్, లకుపతి నాయక్, రవి నాయక్, పాతులోతు బాలాజీ నాయక్, లచ్చు నాయక్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన బంగారు దుకాణాలు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** అక్షయ తృతీయ సందర్భంగా శుక్రవరం జిల్లా కేంద్రంలోని నగల దుకాణాలన్ని మహిళలతో కిటకిటలాడాయి. అక్షయ తృతీయ రోజున బంగారు కొనుగోలు చేస్తూ అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని నమ్మే మహిళలు అక్షయ తృతీయను పురస్కరించుకుని ఉన్నంతలో ఎంతో కొంత బంగారం కొనుగోలు చేశారు. దీంతో అలంకార్‌రోడ్డు, బొడ్రాయి బజార్ ప్రాంతాల్లో నగల దుకాణాలు మహిళలతో కిటకిటలాడాయి. గురువారం బంగారం ధర కెడిఎం 67వేలు , బిస్కెట్ బంగారం 73,500 ఉండగా శుక్రవారం అక్షయ తృతీయ సందర్భంగా రూ.1500ల వరకు పెరిగి కెడిఎం 68,500, బిస్కెట్ రూ.75,300లకు చేరుకుంది. బంగారం ధర పెరిగినప్పటికి దుకాణాలకు వచ్చిన మహిళలు తమ ఉన్న కొద్దిపాటి డబ్బులతో వచ్చినంత డబ్బులతో వచ్చినంత వరకే బంగారం కొనుగోలు చేయడం కనిపించింది. ఇదిలా ఉండగా మరికొందరు తమకు ఉన్నంతలో ధానదర్మాలు చేశారు.

## ఎన్నికలవేళ భారీగా పట్టుబడుతున్న మద్యం

**ప్రజాపక్షం/వలిగొండ :** ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు వలిగొండ ఎస్సై డి.మహేందర్ తెలిపారు. వలిగొండ మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకుడు బందారపు రాములు ఇంటికి మద్యాన్ని తరలిస్తున్నట్లు తెలిపారు. కనకబోయిన ప్రవీణ్ అనే వ్యక్తితోపాటు ఒక లక్ష మూడు వేల విలువగల 93.78 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు ప్రజలు విద్యార్థులు, మేధావులు ప్రజాస్వామిక వాదులు కృషి చేయాలని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బధూల సునీత కోరారు. శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి తీర్మానం మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయుటకు నిరంతరం తన గలంతో క్యూనుస్ వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆధర అభిమానాలు పొందిన తీన్మార్ మల్లన్నను చట్ట సభలకు పంపించే బాధ్యత మన అందరి పైన ఉన్నదని అన్నారు. తెలంగాణలోని విద్యార్థులు, మేధావులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటుగా తీన్మార్ మల్లనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, యాదాద్రి మండలాధ్యక్షులు పుప్పాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి, మాదాపూర్ గ్రామాల్లో ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు గడప గడప తిరిగి మే 13న జరగబోయే ఎన్నికల్లో ఈవీఎం మెషీన్లో మూడవ నెంబర్ చేతిగుర్తు బటన్‌ను నొక్కి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ నాయకులు గడ్డమీది నిఖిల్ గౌడ్, దేవరుప్పుల మల్లేష్, గొప్ప లింగారెడ్డి, ద్యానబోయిన కర్ణాకర్, బీర కాయల అనిల్, దేవరుప్పుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలతో ఎంఎల్ఎ బిఎల్ఆర్



**ప్రజాపక్షం/వేములపల్లి :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి ప్రజా ప్రభుత్వం సాధించుకున్నాం అని దేశంలో కూడా ప్రజా పాలన రావాలంటే ప్రతిఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేయాలని మిర్యాలగూడ ఎం ఎల్ ఎ బిఎల్ఆర్ కోరారు.నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ సిపిఐ నాయకులతో కలిసి శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతోపాటు పనిచేశారు.ఈ నెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎం లోని 3వ నెంబరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి కుందూరు రఘువీర్ రెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య రెడ్డి సిపిఐ కార్యదర్శి జిల్లా యాదగిరి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, బుంగ వెంకన్న, హాజీ కురుపయ్య దైదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు జమైతా ఏ ఉలేమా మద్దతు



**ప్రజాపక్షం/ నల్లగొండ :** నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నట్లు జమైత్ ఏ ఉలేమా అధ్యక్షులు మౌలానా ఎహసానుద్దీన్ ఖాస్మి ప్రకటించారు.గురువారం రాత్రి దారుల్‌ఉలూమ్ నల్లగొండలో జమైత్ ఉలేమాగువులు, ముస్లిం పెద్దలతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు సమావేశమయ్యారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నట్లు తీర్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొందరు రఘువీర్ రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు జమైత్ ఏఉలెమా అధ్యక్షుడు మౌలానా ఎహసానుద్దీన్ ఖాస్మి ప్రకటించారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు ముస్లిం మత పెద్దలకు, ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పిసిసి స్పోక్స్ పర్సన్ డాక్టర్ ఎంఎ హాఫీజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముజ్జు, మత గురువులు మఫ్తి సిద్దిక్, అహ్మద్ ,మౌలానా అక్బర్ ఖాన్, మౌలానా యాసిర్, మౌలానా ఆబిద్ అంజుమ్రషాది, మౌలానా జుబేర్, హాఫీజ్ అతిక్, హాఫీజ్ యూనిస్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

**ప్రజాపక్షం/(దామరచ)మిర్యాలగూడ :** వామపక్ష పార్టీలు బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి డి లింగా నాయక్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దామరచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్,సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజలను వంచించి దేశ ఖజానాను దోచుకొని అప్పుల ఊబిలోకి మార్చిందని అన్నారు.పేదల కోసం కమ్యూనిస్టు పార్టీలు తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం తీసివేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. పేద ప్రజలకు పై అధిక ధరల భారం మోపుతూ ధనికులకు కొమ్ముకాస్తున్న బిజెపి ప్రభుత్వానికి ఈ ఎన్నికలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ ఎన్నికలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయక్, మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్, సిపిఎం నాయకులు లావుడి ఎర్ర నాయక్, బుజ్జిలు పాల్గొన్నారు.

# బ్యాంకును బురిడీ కొట్టించిన ఘనుడు




**ప్రజాపక్షం/గరిడేపల్లి :** నకిలీ బంగారంతో బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకును ఒక వ్యక్తి బురిడి కొట్టించిన సంఘటన శుక్రవారం మండలంలోని రాయినిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం వైకుంఠాపురం గ్రామానికి చెందిన కేశవరపు రాజేష్ గతంలో గోల్డ్ షాపులో పనిచేశాడు. 2023 మే నెలలో మండలంలోని రాయినిగూడెం గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులో తన పేరు, తన బంధువుల పేరు మీద దాదాపు కేజీన్నర నకిలీ బంగారం కుదవపెట్టాడు.దాదాపు రూ.56 లక్షలు లోన్ తీసుకున్నాడు. అయితే లోన్ తీసుకుని సంవత్సరం దాటింది. ఈ నేపథ్యంలో ఇటీవల బ్యాంకు ఉన్నతాధికారులు ఆడిట్ జరిపారు. రాజేష్ కుదవపెట్టిన బంగారం నకిలీదని తేల్చారు. దీంతో బ్యాంకు అధికారులు రాజేష్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే బ్యాంకు అధికారులు బంగారం తనిఖీ చేయకుండా లోన్ ఎలా ఇచ్చారని ప్రశ్న రేకెత్తించడంతో సిబ్బంది పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హజ్ యాత్రికులకు సన్మానం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పవిత్ర మక్కా యాత్రకు వెళ్తున్న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని హజ్ యాత్రికులకు శుక్రవారం పట్టణంలోని అరాఫత్ మసీద్‌లో మిర్యాలగూడ హజ్ సొసైటీ డివిజన్ కార్యదర్శి అర్షద్‌ఖాన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ముఫ్తి ఇమ్రాన్,జాని, కమురుద్దిన్, షరీఫ్, రిఆయజ్, ఏఎస్ఐ షరీఫ్, అఫ్సర్‌పాషా, ఖాజా నాజీమొద్దిన్, రియాజ్, ఖాసీం, మజీద్‌అలీ, నియామతుల్లా, బషీర్,ఖాదర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దిన్, హజ్ సొసైటీ సభ్యులు వాజిద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్ గెలుపుకై ప్రచారం



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోరారు సిపిఐ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ పట్టణంలో పలు వార్డులు వ్యాపార సముదాయాలను తిరిగి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం నిరుద్యోగం అవినీతి పరిష్కరించకుండా ప్రభుత్వ రంగ సంస్థలని ఆదానీ అంబానీలకు దోచిపెట్టిందని ఆరోపించారు. ఒకపక రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని మరోపక్క మతాల పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి అభ్యర్థులను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు విశ్వనాదుల లెనిన్, కౌన్సిల్య తదితరులు ఉన్నారు.

## బసవేశ్వరుని జయంతి వేడుకలు



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** 12వ శతాబ్దంలోనే కుల మత వర్ణ భేదాలను వ్యతిరేకించిన గొప్ప అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడు అని వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు పొగాకు నాగరాజు అన్నారు.పట్టణంలోని వీరశైవ లింగాయత్ జిల్లా కార్యాలయంలో మహాత్మా బసవేశ్వరుని 891 వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఇమ్మడి పరమేష్, కార్యదర్శి ధర్మశెట్టి కోటి, కోశాధికారి కర్నే వరప్రసాద్, దొడ్డ వీరప్ప, ఉప్పు శేఖర్, మామిడి ఈశ్వరయ్య,బత్తుల శ్రీశైలం, శాంతి కుమార్, కోయిలకొండ ఈశ్వరయ్య, మామిడి శ్రవణ్, ఆనంద్, ,నాగలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## చేరికలతో రఘువీర్ గెలుపు ఖాయం



**ప్రజా పక్షం/సూర్యాపేట టౌన్ :** కాంగ్రెస్ పార్టీలో వరద ప్రవాహంలా కొనసాగుతున్న చేరికలతో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు ఖాయమైందని మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావుల ఆధ్వర్యంలో పెన్‌పహాడ్ మండలంలోని మాచారం, అనిరెడ్డిగూడెం, సింగారెడ్డిపాలెం, మల్కాపురం గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ళ తెలంగాణలో కొనసాగిన కుటుంబ పాలన నుండి ప్రజలు విముక్తి పొందారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛాయుతమైన పాలన కొనసాగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు అనిరెడ్డి వెంకట్ రెడ్డి, బండి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పేర్ల శ్రీధర్ యాదవ్, చల్లమల్ల సైదిరెడ్డి, రామయ్య, సంపత్ రెడ్డి, సందీప్, జీవన్ రెడ్డి, శ్రీను, రమేష్‌లతో పాటు 500 మంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, బైరు శైలేందర్, జహీర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిల తెరచాటు రాజకీయానికి చరమగీతం పాడాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి తెరచాటు రాజకీయానికి ప్రజలు చరమగీతం పాడాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజీగౌడ్ అన్నారు.శుక్రవారం మండలంలోని రాయినిగూడెం గ్రామంలో రాష్ట్ర నీటి పారుదల,పౌరసపరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకులు ప్రగల్భాలు పలకడం తప్ప ప్రజలకు చేసిందేమీలేదని, బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ప్రజల కష్టాలను తీర్చే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌సిఎం పాఠశాలకు మైక్‌సెట్‌ను బహుకరించిన పూర్వవిద్యార్థులు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని వేపలసింగారం గ్రామంలోని ఆర్.సి.యం పాఠశాలకు 199798 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు తమ వంతుగా రూ.30వేల విలువగల మైక్‌సెట్‌ను శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ కందుల అనితకు అందచేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు.మైక్‌సెట్‌ను అందించిన పూర్వ విద్యార్థులను హెచ్‌ఎం అభినందించారు. కార్యక్రమంలో రెక్కల ఆదినారాయణరెడ్డి, నాగిరెడ్డి, ముడెం రవీందర్‌రెడ్డి, వీరబాబు, కృష్ణ, రాధా, సునీత పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**ప్రజాపక్షం/నాంపల్లి :** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరారు. పార్టీలో చేరిన వారికి మండల అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఏవిరెడ్డి, వైస్ ఎంపిపి రజిని, పిఏసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, జిల్లా నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు, సినియర్ నాయుకులు నిమ్మల వెంకట్‌రెడ్డి, శేఖర్, రాములు, అడ్వకేట్ కోరే కిషన్, సుధాకర్‌రెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు చాంద్ పాషా, మండల ఉపాధ్యక్షులు యాదయ్య, రాధ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్‌లు సంగెపు గణేష్, హనుమంతు, వార్డు సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, వేలాద్రి, కొండయ్య, ముఖ్య కార్యకర్తలు ఉన్నారు.

## గోమాతకు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం గోమాతకు ఆలయ అర్చకులు హరీష్‌కుమారచార్యులు, మనోహార చార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.అదే విధంగా ఆలయంలో శ్రీ గోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో కోగంటి శ్రీరంగ రామానుజన్, మంచాల శ్రీధర్, రామిశెట్టి శ్రీనివాసరావు, యరగాని గోపాలం, సైదులు, లక్ష్మి , యలమంచమ్మ, అనసూర్యమ్మ, విజయ, నికిత, సువర్ణ, రూప, ఉష, వెంకాయమ్మ, నాగలక్ష్మి , సీతారావమ్మ, రమా దేవి, వెంకటమ్మ, పుష్పావతి, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.